
# సుశీల


## కె.వి.రాఘవాచార్యులు



ఐదు రోజుల పెళ్ళి అత్యంత వైభవంగా ముగిసింది. పెళ్ళికి పదిరోజులు ముందుగా వచ్చి, పెళ్ళి అయిన తరువాత పదిరోజుల దాకా ఉన్న చుట్టపక్కాలు సముచిత సత్కారాలందుకొని స్వగ్రామాలకు సాగిపోయారు. పందిళ్ళు మాత్రం ఇంటిశోభను ఉద్దీపితం చేస్తూ వుండిపోయాయి. ఇప్పుడు చుట్టాలెవ్వరూ లేరు. మడిగట్టటానికింకా సమయం వుంది. పంచలో ఏదో ఆలోచిస్తూ పద్మనాభశాస్త్రి పందిరి వంక తదేకంగా చూస్తుండిపోయాడు.

ఆయన భార్య నారాయణి. సదాచార సంపన్నురాలు. కొంత వయస్సు ముదిరినా చూడాలనిపించే దేహచ్ఛాయ. వాలుకన్నులు, పైట సర్దుకొంటూ, భర్తకు దగ్గరగా స్తంభానికి చేరువలో నిలబడి ''ఏమండీ! మీరు చేసిన పని యేమీ బాగాలేదు. చదువు చట్టుబండలూ ఉంటే సరా! ఆ పెళ్ళికొడుకును చూస్తే నాకే అసహ్యం వేసింది. ఆ పళ్ళేంటి? ఆ కళ్ళేంటి? పోనీ నడకన్నా బాగుందా? చూసి చూసి మంచి సంబంధమే చేశారు. పైగా చుట్టుపక్కల అమ్మలక్కలు తలోమాటా అంటూంటే నాకెంత బాధవేసిందో? అవన్నీ వింటూ ఎలాగున్నానో ఆ భగవంతుడికెరుక'' అంటూ మరింత దగ్గరకొచ్చింది.

''మీకిది తెలుసా? మన ప్రక్కన మీనాక్షి లేదూ- అదే




## ధైర్యశాలి ఆయేషా

'నహి నహి, అభినహి' విడియో ఆల్బంతో సంచలనం సృష్టించిన ఆయేషా టకియా 'టార్జాన్ ది వండర్ కార్' సినిమాతో బాలీవుడ్‌లో ప్రవేశించింది. ఆ సినిమా పెద్దగా ఆడకపోయినా, ఆయేషాకి మటుకు గుర్తింపు వచ్చింది. అయితే దురదృష్టం కూడా ఆమెని వెంటాడింది. 'సోచానతా' సినిమా షూటింగ్‌లో విపరీతమైన జాప్యం జరగడం, షారూఖ్‌ఖాన్ సినిమా 'మైహూనా' నుంచి సడన్‌గా తొలగించడం ఇవన్నీ ఆమెని డిప్రెషనకి గురిచేశాయి. అయితే పరిస్థితులతో ఆయేషా ధైర్యంగా పోరాడి మళ్ళీ బాలీవుడ్‌లో నిలదొక్కుకుంటూ వుంది.

శంకరశాస్త్రిగారి భార్య ఆమెదీ ఆ వూరే కదా. వాళ్ళ ప్రక్కయిల్లేనట. ఆమెకూడా అబ్బాయి గుణగణాలన్నీ ఏకరువు పెట్టింది. అడిగితే మీరేమంటారోనని నలుగురి ముందూ నోరు నొక్కుకొని వున్నాను'' అంటూ స్తంభానికి తలానించి వెక్కి వెక్కి ఏడవటం ప్రారంభించింది.

పద్మనాభశాస్త్రి మోచేతులు కుర్చీ చేతులమీద ఉంచి నిటారుగా కూర్చుని నారాయణి వంక ప్రశ్నార్థకంగా చూస్తూ ''నారాయణీ! ఎందుకలా బాధపడతావు? సాధారణంగా లోకంలో కన్య – వరుని రూపానికి ప్రాధాన్యం ఇస్తుంది. తల్లి ఆస్తిపాస్తులు చూస్తుంది. తండ్రి విద్యా వినయసంపన్నత చూస్తాడు. బంధువులు కులమైతే చాల్లే అనుకుంటారు. మిగిలిన వారు భోజన భాజనాలకి ప్రాధాన్యం ఇస్తారు. అదీగాక పెళ్ళిళ్ళు దైవ ఘటనంతో జరుగుతాయి. కల్యాణ ఘడియ కదలి వస్తే మనమెవరం ఆపటానికి? అమ్మాయి జాతకం చూపించినప్పుడు నీవూ ప్రక్కనే వున్నావుగా? ఆయనేం చెప్పాడో మరిచావా? ఈమె వివాహానంతరం మహా సంపన్నురాలౌతుందనీ, పుట్టినింటికీ మెట్టినింటికీ వన్నె వాసి తెస్తుందని, భర్తను సేవించి పతివ్రతా తిలకమౌతుందని చెప్పలేదూ? ఎందుకలా బేలవై కళవళ పడతావు? అసలింతకీ మీనాక్షి ఏం చెప్పిందేవిటి? ఏం చెబితేనేం? పెళ్ళా- అయిపోయింది. ఇప్పుడు మనమేం చేయగలం? అంతా ఆ పాండురంగని కృప'' అంటూ కుర్చీలోనుంచి లేచి, పంచ సర్దుకుని నారాయణి భుజం మీద చేయివేసి ఓదార్చుతున్నట్లుగా ''ఏమే! నిన్నే ఇలా చూడు'' అన్నాడు.

పద్మనాభశాస్త్రి పలకరింపుతో నారాయణి దుఃఖం కట్టలు తెంచుకుంది. ఎక్కిళ్ళు ఆపుకుంటూ కన్నీరు తుడుచుకుంటూ–

''ఏమండీ! ఇదంతా దాని తలరాత'' అంటూ నోటిలో చెంగుపెట్టుకుని కవోష్ణమైన కన్నీటిని విడిచింది.

పద్మనాభ శాస్త్రి ''ఊ! ఏమిటిది?'' అంటూ అనునయించాడు. విషయం చెప్పమని కన్నులతోనే అడిగాడు.

''మన అల్లుణ్ణి! ఆ వూళ్ళో అందరూ అష్టావక్రుడంటారట. రూపమా- లేదు. కోపమా?- అధికంట. విపరీతమైన లోభిట. ఎంగిలి చేత్తో కాకిని కూడా తోలడట. అలవికాని మాత్సర్యంట. టక్కరిట. మహా మాయగాడట. చపలచిత్తుడట్ట. బంధువుల పొడ కూడా గిట్టదట. బడాయిల పుట్టట. పరమ మూర్ఖుడట. ఏ మనిషినీ చచ్చినా నమ్మడంట. గర్విష్టిట- తగాదాల తంపులమారిట. పెడవాదనంతో పెంకి ఘటమట- కొందరు ఈయన్ని పిచ్చివాడని కూడా అంటారట. ఇంకా...'' అంటూ ఏదో చెప్పబోతున్నది.

పద్మనాభశాస్త్రికి పట్టరాని కోపం వచ్చింది. అయినా దాన్ని పెల్లుబికి రాకుండా సముదాయించుకుని ''చూడు నారాయణీ! లోకులు పలుగాకులు. అనేకరకాలుగా వదంతులు వ్యాపింప చేస్తారు. అవి మనం నమ్మకూడదు. చెప్పుడు మాటలు వినే వాళ్ళ చెవులు కోయమన్నారు. ఇంతకీ వాళ్ళకి రాశిపెట్టి వుంది. అయింది. ఇంకాపు. అంతా లలాట లిఖితం. అదుగో అమ్మాయి వస్తోంది'' అంటూ కనిపించని ఆవేదనతో, బరువెక్కిన గుండెతో మెల్లగా మెట్లు దిగి బయటకు వెళ్ళాడు.

నారాయణి పిల్ల చూడకుండా కొంగుతో కన్నీళ్ళొత్తుకుంది. లేని నవ్వును కొంచెంగా ముఖాన పులుముకుంది. లేడి పిల్లలా గెంతుతూ వస్తున్న సుశీలను చూసి నిట్టూరుస్తూ- 'భగవంతుడిలా చేస్తాడనుకోలేదు. క్రిందటి జన్మలో ఏ కొరనోములు నోచిందో నా తల్లి. ఎవరికైనా పూర్వ జన్మంలో చేసిన పాపపుణ్యాలు అనుభవించక తప్పదు కదా' అని తనలో తానే అనుకుంది.

సుశీల దాపుకు వచ్చేసింది. అమ్మను చూసి ఆనందంతో ''అమ్మా! ఈనాడు రంగడెంత ప్రసన్నంగా వున్నాడో? ఆ తండ్రిని వదలి రాబుద్ధి పుట్టలేదు. నేను తులసీ దళాలు మధ్య వేసి కట్టిన మల్లెచెండు రంగని కంఠానికి ఎంత నిండుదనం ఇచ్చిందో? ఈ ఉదయం స్వామికి పల్లకీ సేవచేశారు. ఆ వూరేగింపును వదలి రావాలనిపించలేదు. పాండురంగని భజనను వింటుంటే అంతా మైమరచిపోయారు. ఈ రాత్రికి స్వామికి దీపోత్సవంట. అమ్మా! నీవూ రావచ్చుగా. అసలెప్పుడూ రావు. నీకిల్లే వైకుంఠం. ఇదుగో ప్రసాదం'' అంటూ ఒయ్యారంగా తల్లి చేతుల్లో పెట్టింది. అమ్మకో చిన్న నవ్వు విసరి 'పాండు రంగ నామం-పరమపుణ్య ధామం' అని పాడుకుంటూ లోనికి వెళ్ళింది.

కాలం మారిపోతోంది. ఋతువులు వాటి ధర్మాన్ని తు.చ తప్పకుండా పాటిస్తున్నాయి. సుశీలలో కొత్త కొత్త సోయగాలు వెల్లివిరిస్తున్నాయి.

విత్తుకు తగిన ఒత్తరితనం చూడముచ్చటగా వుంది. పచ్చని శరీరం. నల్లని నిడుపైన కుటిల కుండలాలు. నల్లకలువలనే వెక్కిరించే విశాల నయనాలు. ఆరెంటినీ దగ్గరకు రానీయకండా అడ్డుపడ్డ సంపంగి ముక్కు. ముఖ చంద్రబింబంలో అమృతం దాచినట్లు బింబాధరం. ఆభరణాలు లేకున్నా రాగాభరణమే ఆభరణంగా పొందికగా కుదిరిన శంఖంలాంటి కంఠం. పసందైన బాహుమూలాలు. ఇక మిగిలిన అవయవాలన్నీ ఏవేవి ఎంతెంత ఉంటే ఆ యవ్వనవతికి అందం కలిగిస్తాయో అవి అంతంతే ఉన్నాయి. చంద్రకాంతిని దెచ్చి మూటగట్టి బంగారంతో కలిపి పోత పోసినట్లుంది ఆమె రూపం.

అమ్మాయిని కాపురానికి పంపమని, ఆచారవ్యవహారాలు అన్నీ వివరించి, తేవలసిన తినుబండారాలు వగైరాల చిట్టా వారికిచ్చి భోజనం ముగించుకొని పద్మనాభశాస్త్రి చేత సన్మానం అందుకొని తన ఊరుదారి పట్టేశాడు వార్తాహరుడు.

అమ్మాయిని అత్తవారింటికి పంపవలసిన ముహూర్తం దగ్గరపడింది. నారాయణి చుట్టుపక్కల వారందరినీ పిలుచుకొని వారు నేర్పుగా చేసే పిండి వంటలన్నీ చేయించింది. ఆ ఘుమ ఘుమలకు ప్రక్కవారల నోళ్ళూరాయి. కాపురానికి కావలసిన ఇత్తడి సామానులు, మంచాలు, బల్లలు, కావడిపెట్టె, కుర్చీలు వగైరాలన్నీ ప్రత్యేకంగా బండిని అలంకరించసాగాయి. పిండివంటలు మరో బండినెక్కాయి. అరిశెల కావళ్ళు అందంగా ముందుకు చేరాయి. సుశీల అమ్మతో ప్రత్యేకంగా అలంకరించిన బండిని ఎక్కింది. మనస్సులో ఎన్ని మధురోహల హోరులో చెప్పనలవికాదు. తన ఇలవేల్పు పాండురంగణ్ణి తన వడిలో ఉంచుకుంది. ''రంగా! మనం మన యింటికి వెళుతున్నాం. ఇకమీద నాకు నువ్వు. నీకు నేను'' అని ఆ రంగన్ని ముద్దాడింది. బండ్లు సాగాయి. ''పోయే దారిలోనే విఠలుని దేవాలయం వుంది. అటుగానే పోనివ్వండి నాన్నా'' అంటూ కోరుకుంది.

ముహూర్తం చూసుకొని, శకునం గణించి బండ్లు బయలుదేరాయి. రంగని గుడి వద్ద బండ్లాగినాయి. సుశీల మనసారా రంగని సేవించుకుని వచ్చింది. బండ్లు సాగాయి.

ఈ వార్త ముందుగానే సుశీల భర్తకు చేరింది. ఆమె అత్తమామలు కాశీకి తీర్థయాత్రలకు వెళ్ళారు. ఇంక చంద్రశేఖరుడు ఒక్కడు మాత్రమే ఇంట్లో వున్నాడు. ఆ యిల్లు ఎలా వుండాలో అలాగుంది. ఏ మూల చూసినా చెత్తా చెదారం పేరుకుపోయింది. బూజుపట్టి తోరణాలుగా వేలాడుతున్నాయి. దుమ్ము విషయం సరేసరి. చంద్రశేఖరం ఒకచోట గుడ్డతో అటు ఇటు దులిపి, చాపమడిచి వేసుకుని దానిమీద కూర్చుని ఆలోచిస్తున్నాడు.

''నా అబద్ధపు వర్తమానం అందగానే ఎగరేసుకుంటూ వచ్చారు. నన్నేం నిలదీస్తారో? అయితే నాకేమిటి? దూషకా భూషణ తిరస్కారాలు శరీరానికే గాని ఆత్మకు చెందించుకోకూడదు. చూద్దాం'' అంటూ కాస్త మెల్లగల మిడిగుడ్లు అర్థ నిమీలితంగా మూసుకుని కూర్చున్నాడు. ఏమీ పట్టనట్లు చుట్టు ప్రక్కలవారు గుమిగూడారు. '' ఏరా ఏంటీ చోద్యం? అత్తా, మామా కొత్త పెళ్ళాం వచ్చినా నోరు మెదపడేం? ఆహ్వానం విసర్జనం లేకుండా స్థాణువులా గుండిపోయాడు. '' ఏం విచిత్రం'' అంటూ ముక్కు మీద వేలేసుకున్నారు.

పిల్లనిచ్చిన వారికి పలకరించక తప్పదుగదా! పద్మనాభశాస్త్రి గారు ముందుకొచ్చి '' ఏం నాయనా! బాగున్నావా. అమ్మా నాన్నా ఏరి? సామానులు ఎక్కడ పెట్టించమంటావు. ఆడది లేకుంటే ఇంతే మరి? నీ వంట్లో బాగుందా నాయనా?'' సమీపించబోయాడు.

చంద్రశేఖరం ఇక ఆలశించకుండా ''అక్కడే ఆగండి. మీరు లోనికి రాకూడదు. మాజ్ఞాతి ఒకడు చాలా దూరపుచుట్టరికం లెండి, వాడు నాలుగు రోజుల క్రితం మరణించాడు. ప్రస్తుతం ఆశౌచంలో



## ఫ్రెండ్లీ షారూక్

ఫ్రెండ్‌షిప్‌కి షారూక్‌ఖాన్ చాలా ఇంపార్టెన్స్ ఇస్తాడు. అతని స్నేహితుల్లో ఇప్పుడు మొదటి స్థానం ఫరాఖాన్‌కే. 'దిల్‌సే' సినిమాలో 'ఛయ్యా ఛయ్యా' పాటకి డాన్స్ కంపోజ్ చేసింది ఫరానే. అప్పటినుంచి వాళ్ళ స్నేహం పెరిగి పెద్దదైంది. 'మైహూనా' సినిమాను ఫరా డైరెక్ట్ చేసింది. నిజానికి ఆ సినిమాపై షారూక్‌కి పెద్దగా ఆశలేం లేవు. దీనికి కారణం ఫరాఖాన్ డైరెక్షన్ చాలా గందరగోళంగా వుండేది. అయితే సినిమా విడుదలయ్యేసరికి అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఆ సినిమా హిట్టయింది. వాళ్ళ స్నేహం దెబ్బతినకుండా కాపాడింది.

వున్నాం. నాతోబాటు మీ అమ్మాయికి కూడా తప్పదు కదా. ఆమెనిక్కడుంచి మీరు వెళ్ళండి'' అని ముక్తసరిగా చెప్పేడు.

పక్కవారు ముక్కుమీద వేలేసుకున్నారు. ''చూశార్రా! దొంగపక్షి. అబద్ధాల పుండాకోరు. వీడి కొంపకు ఏ చుట్టం వచ్చినా ఇదే తంతు. కొందరికి పురుడని చెప్పి పంపుతాడు. మరికొందరికి సూతకమని చెప్పి పంపుతాడు. ఇల్లు చచ్చినా చిమ్మడు. చిమ్మితే చీపురు అరిగిపోతుందని. ఇంట్లో దుమ్ము కొంత పక్కవారికి చేరుతుందని. అది సరేరా. అమ్మా నాన్న లేనప్పుడు కొత్తగా పెళ్ళాన్ని తీసుకురమ్మని కబురు పెట్టడమేంటి? వట్టి నభద్రష్ట! పాపం'' అంటూ ఏదో అనబోతూ ఆపేశారు.

ఈ మాటలన్నీ పద్మనాభ శాస్త్రితో బాటు అందరూ విన్నారు. కాని విననట్లే ఉన్నారు. కొత్తగా కాపురానికి వచ్చిన కోడలు ముందే చీపురు పట్టకూడదు. కదా! అందుకని నారాయణి ఒక తావున చిమ్మి సామానులు సర్దించింది. మడితో వంట చేసింది. తామేదో ఇంతతిని కూతురికీ అల్లుడికీ వడ్డించింది. పదార్థాలు బహు పసందుగా వున్నాయి. చంద్రశేఖరం బుర్రలో ఏదో ఒక తెలివైన మెరుపు మెరిసింది. అత్తగారి వంక తిరిగి–

''ఏవండీ అత్తగారూ! మీరు మీ యింటి దగ్గర ప్రతిరోజూ ఇలాగే చేసుకు తింటారా ఏమిటి? ఏం ఖర్చు? ఎంత ఖర్చు? బ్రతకటానికి తినాలేగాని తినటానికి బ్రతకకూడదు?'' అంటూ సుశీలవైపు తిరిగాడు.

''ఈ మాటలు గుర్తుంచుకో! నేను కోటికి పడగలెత్తలేదు. మీ పద్ధతులు యిక్కడ పనికిరావు. నేను చెప్పినట్లే వినాలి'' అంటూ–

''అత్తగారూ! పప్పుచారు చాలాబాగుంది. అంటే మళ్ళా వడ్డించమనిగాదు. ఆ మిగిలింది మూతపెడితే రేపటికింకా బాగుంటుంద''ని తన తెలివికి తానే ఆనందించుకుంటూ చేతులు కడగటానికి చెంబును తీసాడు. చూశాడు కంచు చెంబు. తళతళలాడుతోంది.. కిలుంగాని మకిలిగాని కంటికి కానరాలేదు. చంద్రశేఖరం గుండె చటుక్కున ఆగినంత పనైంది.

''ఏమండీ! ఏమిటీ పని? చెంబు అరగదీశారు. పైగా చింతపండూ ఖర్చుచేశారు. ఆ చింతపండుంటే రెండు రోజులు చారుకొచ్చేది. చెంబు తొందరగా చిల్లిపడేదీ కాదు'' అంటూ నొచ్చుకున్నాడు. వరండాలో ఎత్తుబల్ల మీద సర్దిపెట్టిన తాంబూలం దట్టించాడు. మిగిలినవి దాచమని పురమాయించాడు.

దూరంగా కూర్చున్న మామగార్ని గర్వంతో కూడిన మందహాసంతో ''మామగారూ! ఇలా రండి'' అంటూ మండువాలోని ఒక భాగానికి తీసుకొని పోయాడు. వడ్లపురిని చూపుతూ '' ఇవిగో ఇవి నిరిటివి. పురి కట్టించి, మట్టితో మెత్తి ముళ్ళకంచె కట్టించాను. ఇది తీసి వాడవలసిన అవసరం లేదు. ఇంతవరకు రాలేదు. ఇది ఈ సంవత్సరం పంట. అదే అవసరం లేనప్పుడు దీనితో యేంపని? రాజులని అర్థించీ తెచ్చిన పదార్థాలివిగో కోకొల్లలు. అవి మంచివైతే తీయాలనిపించదు. అందుకని పస్తులైనా వుంటాను. కాని అవి మాత్రం తీయను. బంధువులెవరూ మా యింటికి రారు. నేనూ వాళ్ళ ఇళ్ళకు పోను. అందరినీ ఆదుకోటానికి అప్పులిచ్చే మనస్తత్వం నాది కాదు. ఒకవేళ అలాగా అప్పుగా పొరబాటున యిస్తే వడ్డీతో సహా వసూలు చేసేంతవరకూ నిద్రపోను. ఎవడైనా దానంగానో, ధర్మంగానో ఇస్తానంటే వాడిని చచ్చినా వదిలే ప్రసక్తి లేదు. వాడి యింటి ముందు పడిగాపులు పడి మరీ తెచ్చుకుంటాను'' అంటూ ఇంకా చెప్పబోతున్నాడు.

''చంద్రశేఖరం! నీవు చెప్పినవన్నీ చాలా బాగున్నాయ్. నీ మనస్సులోని భావాలూ తెలిసినాయి. ప్రొద్దు వాలుతోంది. మరి మేం ప్రయాణం ఔతాం'' అని నిబ్బరంగా చెప్పి తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు.

సుశీల, నారాయణిని చూసి కళ్ళనిండా నీళ్ళు నింపుకుంది.

''అమ్మా!'' అంటూ తల్లిని గట్టిగా కౌగిలించుకుంది. తల్లి మనసు దిటవు చేసికొని ''అమ్మలూ! నీవన్నీ తెలిసినదానివి. ఆయన మనసెరిగి మసలుకో తల్లీ. అల్లుని అంతరంగం అనుకున్న దానికన్నా అధికంగానే వుంది. ఎలా సర్దుకొనొస్తావో? అన్నింటికీ ఆ పాండురంగడే ఉన్నాడు'' అంటూ తలనిమిరి బరువెక్కిన గుండెతో బండిలో కుదలబడింది.

''అత్తగారూ! పప్పుచారు చాలాబాగుంది. అంటే మళ్ళా వడ్డించమనిగాదు. ఆ మిగిలింది మూతపెడితే రేపటికింకా బాగుంటుంద''ని తన తెలివికి తానే ఆనందించుకుంటూ చేతులు కడగటానికి చెంబును తీసాడు. చూశాడు కంచు చెంబు. తళతళలాడుతోంది.. కిలుంగాని మకిలి గాని కంటికి కానరాలేదు. చంద్రశేఖరం గుండె చటుక్కున ఆగినంత పనైంది.

పద్మనాభశాస్త్రి తల పంకించి, నోటమాట రాక కళ్ళతోనే సుశీల దగ్గర సెలవు తీసుకున్నాడు. బళ్ళు సాగాయి. సుశీల బళ్ళు కనిపించిందాకా చూసి బెంగగా లోపలికి మెల్లగా అడుగులు వేసుకుంటూ వెళ్ళింది.

తెల్లవారు జామున కోడి కూతతో లేచింది సుశీల. నాలుగు పక్కలా చక్కగా కసువూడ్చింది. గోమయంతో కళ్ళాపిచల్లింది. రంగవల్లులు తీర్చింది. పాత్ర పరిశోధనం చేసింది. వంట యింటిని, ఇంటిని పద్ధతిగా సర్దుకుంది. స్నానాదులు ముగించుకొంది. పాండురంగ విఠలుని పూజలో నిమగ్నమైంది.

చంద్రశేఖరం తన మంచం మీదనుంచే మత్తుకళ్ళతో గవాక్షం గుండా వీధి ద్వారం వైపు చూసాడు. ఆశ్చర్యం వేసింది. 'ఇది నా కొంపేనా? అమ్మానాన్నా కాశీకి పోయిన నాటినుండి ఈనాటి దాకా ముగ్గువేసిన పాపానబోలేదు' అనుకుంటూ అనాలోచితంగా పెరటిలోకి పోయి చూశాడు. పరిశుభ్రతకు తట్టుకోలేక పోయాడు. ఇల్లంతా కాలుగాలిన పిల్లిలా కలయదిరిగాడు. సామానులు చూస్తే వాని మతిబోయింది. ఇవి నావేనా అనిపించింది. నేరుగా పూజామందిరం దగ్గరకొచ్చాడు. దీపారాధనలు చూసేసరికి చంద్రశేఖరానికి మతిబోయింది. ఆవేశంతో వూగిపోయాడు. సహనం నశించింది.

''ఏమే! ఏమిటీ పూజలు పురస్కారాలు? ఎవరి కోసం? తక్కువగాకుండా రెండుపక్కలా రెండు కుందులా? నాలుగు రోజుల పాటు తిరుగ మోతకు వచ్చే నూనెను ఇలా పాడు చేస్తున్నావా? నివేదనలు గివేదనలు మా యింట ఆనవాయితీ లేదు. ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయకు. తెలిసిందా?'' కక్కసింపుగా అన్నాడు.

సుశీల తలతోనే సరేనన్నట్లు తలూపింది.

అంతలో చంద్రశేఖరం ''ఇట్రా'' అని గద్దించాడు. సుశీల వినయంగా వచ్చి తలుపు దగ్గర ఓరగా నిలబడింది. చంద్రశేఖరం ఆ చీకటి గదిలో ఓ మూల బాన దగ్గర నిలబడి, ''ఇవిగో! ఇవి నీ బియ్యం. చూడు'' అని మూత తీశాడు. ముక్కవాసనతో ముక్కుపుటాలు మూత బెట్టించినై. పురుగులు లుకలుకలాడుతున్నాయి. అయినా సరే సుశీల కొంచెం కూడా ఏవగింపు పొందలేదు. 'మహాప్రసాదమ'ని స్వీకరించినట్లు వినయంగా తలూపింది. మళ్ళా చంద్రశేఖరం హేళనగా నవ్వుతూ ''చిక్కినైగదా అని అన్నీ ఒక్కరోజే బొక్కేసేవు? ఇదిగో ఈ కొలపాత్రతో ఒకటి వండుకో. అదే రేపటికి మాపటికీ. నీకూ నీ రంగనికీని– తెలిసిందా?'' గొణుక్కుంటూ భార్యవైపు చూశాడు.

సుశీల పెదవి కదల్చలేదు. దాంపత్య సుఖం కూడా నిషేధించాడు. అలాగైతే తన బలం పోతుందని, సంతానం అధికంగా కలుగుతుందని. అక్కరలేని అభిమానాలు కలగవచ్చునని తనకు భయంట!

అప్పుడప్పుడు భార్య ఏదైనా అవసరానికడిగితే గొణుక్కునే వాడు. కొన్నింటికి విసుక్కునే వాడు. కొన్నింటికి అత్త మామల్ని దూషిస్తూ తుటూరాలు పలికేవాడు. ఇంతకన్నా ఇంకెందుకని చారెడు కొంగులో పోసేవాడు. అదే మహాభాగ్యంగా స్వీకరించేది సుశీల. కాని భర్త ప్రవర్తనని గురించి మనసులో బాధపడేది. '' ఏమిటీయన శాకం కోసమో, లవణం కోసమో పరులను ఎందుకు యాచిస్తారు? ఎదుటి వాళ్ళ యింటి మట్టి కూడా తనకు ఏ కొంచెమైనా రావాలని ఎందుకు కోరుకుంటారు? ఈగకు కాటుగాని, దోమకు బలిగాని వేయరెందుకని? అతిథి అభ్యాగతి పూజలు ఆచరించరెందుకు? పాండురంగని కృప వీరిపై యింకా ప్రసరించలేదేమో''నని చింతించేది. అయినా నాధుని పదసన్నిధి తన పెన్నిధిగా తలచుకుంటూ కాపురం వెళ్ళదీస్తోంది. భయంకర తాపాన్ని సహిస్తూ సూర్యుని అనురాగాన్ని అనంతంగా పొందిన ఛాయాదేవి ఆమేనేమో అనిపించేది.

కొన్నిరోజులు ఇలా గడచి పోయినాయి. ఒక రోజున... ''ఎవరండీ ఇంట్లో? ఎవరూ లేరా'' అనే పిలుపు వినిపించింది.

సుశీల బయటకు వచ్చింది. ఎదురుగా చిట్టి వడుగు కనిపించాడు. ఆపాదమస్తకం ఆశ్చర్యంగా చూసింది. వడుగు తన కుడి చేతిని పైకెత్తి ''శుభం భూయాత్'' అని దీవించాడు. పాలబుగ్గల పసివాడు. మందస్మిత వదనంతో ముద్దులు మూటగడుతున్నాడు. అనుకోని భక్తిభావంతో శిరస్సువంచి నమస్కరించింది.

''అమ్మా! ఆకలి. కడుపులో ఒకటే సొద. ఈ బ్రహ్మచారికి పట్టెడన్నం పెట్టి ఈ ప్రాణం నిలబెట్టు తల్లీ! పుణ్యముంటుంది'' అంటూ ఆ బ్రహ్మచారి

అరుగుమీద స్తంభాన్ని ఆనుకుని చేరగిలబడి కూర్చున్నాడు. వాని ముఖంలో ఆకలి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. చాలా దూరం నుంచి నడచి వస్తున్నాడు కాబోలు.. పాపం కాళ్ళను మెల్లగా పిసుక్కుంటున్నాడు. మళ్ళీ కంఠం ఎత్తుతూ తానూ లేచాడు.

''ఏం తల్లీ! అర్థం కాలేదా? ఆకలి. నేనా పసివాణ్ణి. ఆకలికి ఆగలేను. లోనికి పద వడ్డింతువుగాని'' అంటూ అసహనంతో లోనికి దారితీస్తున్నాడు.

ఇక లాభం లేదని సుశీల ''బాబూ! నీవెవరు? నువ్వెక్కణ్ణుంచి వస్తున్నావు? ఇక్కడికెందుకొచ్చావు? నీవెక్కడకు వెళుతున్నావు? నిజంగానే నీ ముఖంలో ఆకలి కనిపిస్తోంది'' అని ఏదో అడగబోయింది.

కుర్రాడు చురుగ్గా ''అవునమ్మా! అదేగా నేనూ చెప్పింది. పద పద'' అంటూ విడ్డూరంగా వేగిరపెట్ట ప్రారంభించాడు.

సుశీల నిదానంగా ''బాబూ! నీవిక్కడే కూర్చో. మా వారు ఊళ్ళో లేరు. ఇదుగో అరగడియలో వచ్చేస్తారు. అంతలో నేనూ వంట తయారు చేస్తాను. మీరిద్దరు హాయిగా భోజనం చేయవచ్చును'' అని ఓదార్పుగా అంది.

బ్రహ్మచారి అసహనంగా ''చూడమ్మా! నాకు ఆరేడు రోజులుగా భోజనం లేదు. నీవు వంట చేసే దాకా నేనుండలేను. అడుగు మాడిన అన్నం వుంటే పెట్టు. లేదా పులిసిన మజ్జిగలో నుంచిన అన్నం పెట్టు. కాదా చద్దెన్నం ఉంటే పెట్టు. ముందు నా ఆకలి తీర్చు'' అంటూ జాలిగా ఆమె వంక చూశాడు. ఆమె కేదో సందేహం కలిగినట్లు గ్రహించి ''తల్లీ! నీ సందేహం నాకర్థమైంది. చద్దెన్నం తింటే బ్రహ్మచారినైన నాకు పాపమొస్తుందని కదా! నాకే పాపమూ రాదు. నేను జపతపాలతో పోగొట్టుకుంటాను. పద పద. తల్లీ! ఆకలి'' అని తొందర పెట్టడం ప్రారంభించాడు.

''చద్దెన్నం వడ్డించిన నాకు పాపం గదా బాబూ! ఒక్క క్షణంలో వంట చేస్తాను. కడుపు నిండా తిని, నీవు నీ యిష్టం వచ్చిన చోటుకు పోవచ్చును'' అంది స్వాంతనగా సుశీల.

''ఆగాగమ్మా! నాకూ ధర్మాలు తెలుసు. ధర్మసూక్ష్మాలు తెలుసు. దారిలో ప్రయాణించేటపుడు ఆచారాలసలేమీ లేవు. ఎవరైనా, ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాగైనా, ఎంతైనా భోజనం చేయవచ్చు. అంతమాత్రంతో నా బ్రహ్మచర్యం ఆవంత కూడా చెడదు. ఇంకా ఆలస్యం చేస్తావేం? ముందు భోజనం పెట్టి ప్రాణ రక్షణం చెయ్యి. పద తల్లీ! ఈ చిన్నపొట్ట కింత అన్నం నీళ్ళూ పొయ్యి'' అని తొందరపెట్టి హడావిడి చేయటం అధికం చేశాడు. సుశీల కదలలేదు.

ఆలోచనలతో కొట్టుమిట్టాడుతోంది. పరిస్థితిని బ్రహ్మచారి బాగా అర్థం చేసికొన్నాడు. ధర్మాన్ని బోధిస్తూ ''చూడమ్మా! నా అంతట నేనుగా భోజనార్థం వచ్చాను. చుట్టాన్ని కాను. పక్కాన్నీ కాను. కేవలం అతిథిని. అభ్యాగతుణ్ణి కూడాను. అభ్యాగతుడు స్వయం విష్ణువు కదా! మాట వలన, మనస్సు వలన, శరీరం వలన, చేష్టవలన కలిగిన అధర్మం ఏదైనా వుంటే అది అభ్యాగతిని అర్చించడంతో పోతుందని పెద్దలంటారు. ఇంత చెప్పినా అర్థం కాలేదా తల్లీ! నాకూహ తెలిసినప్పటినుంచీ పుణ్యతీర్థాలు, పుణ్యక్షేత్రాలు దర్శించటమంటే మహాపేక్ష. చాలామంది విఠలుని దర్శనార్థులై వెళుతూ వుంటే నేనూ బయలుదేరాను. దగ్గరా దాపా? నడిచి నడిచి కాళ్ళు లాగేస్తున్నా అలాగే ఇంతదూరం వచ్చాను. మా వాళ్ళందరూ చకచకా సాగిపోయారు. నేను మార్గాయాసంతో ఆకలికి తాళలేక నీ యింటిని వెదుక్కుంటూ వచ్చాను. ఈ లోకంలో ఆకలిని అధిగమించిన వాడు లేడుగదా. అమ్మా..అబ్బా!'' అంటూ దీనంగా సుశీల వంక చూశాడు.

''పోనీ చద్దియైనా పెడదామా అంటే అవి ముక్కిన బియ్యం. నేనంటే ఎలాగో తింటాను. మరి అభ్యాగతునికి ఎలా పెట్టడం? మావారికని నిన్న ఉదయం వండిన అన్నం వుంది. అదెలాగుందో? ఆయన ఎప్పుడు వచ్చి వడ్డించమంటాడో? ఈ బుడతడా తొందరపెట్టేస్తున్నాడు. మరి చద్దెన్నం పెడితే పాపమంటారు. పోనీ రూపాయో అర్ధో యిచ్చి పంపుదామా అంటే పోయేటట్లు లేడు. పాపం నడిచి నడిచి అలసిపోయాడు. ఉన్న అన్నం చాలుతుందో చాలదో? చాలకపోతే పెద్ద జగడం చేస్తాడేమో. కొసరి కొసరి గొంతెమ్మ కోరికలు కోరితే ఎలా తీర్చాలి. ఇప్పుడితనికి వడ్డించాలా వద్దా? ఇలాంటి తీర్థయాత్రికులు మొరటుగా ముఖం ముందే దులిపేస్తారని అంటారు. పది తావుల్లోనూ చెబుతారు. మళ్ళా వండిపెడదామా అంటే ఆగేటట్లు లేడు. దూకుడుమీదున్నాడు. సరే! ఇక లాభం లేదు. పదనాయనా''



## చరిత్రకారుడు

ఈ ఫోటోలో మనిషి పేరు రమేష్ సిప్పి. షోలే సినిమా దర్శకుడు. భారతదేశ వెండితెరపై ఇంతవరకూ షోలే లాంటి సినిమా రాలేదంటారు. షోలే తీసేనాటికి రమేష్ బాగా యువకుడు. ఒక యజ్ఞంలా శ్రమించి తీశాడు. అందుకే ప్రతి ఫ్రేమ్‌లోనూ ఆ గొప్పతనం కనిపిస్తుంది. విశేషమేమంటే షోలే విడుదలైన తొలి రోజుల్లో ఫ్లాప్‌టాక్ వచ్చింది. అదేవిధంగా అంత మెగాహిట్ సినిమాకి ఒక్క అవార్డు కూడా రాలేదు. 30 ఏళ్ళ తరువాత ఫిలిం ఫేర్ తన తప్పుని దిద్దుకుని 50 ఏళ్ళలో బెస్ట్‌ఫిల్మ్‌గా షోలేని గుర్తించింది.

అంటూ తాను పెరటిలోకి వెళ్ళింది.

బ్రహ్మచారి కుడికాలు గుమ్మం దాటించాడు. చుట్టూ కలయచూశాడు. ''ఆహాహా! ఎంత భాండ శుద్ధి. ఎంత గృహశుద్ధి. అందుకే ఇంటిని చూసి ఇల్లాల్ని చూడమన్నారు. ఆనందంగా ఉంది'' అంటూ ఏదో ఆలోచిస్తున్నాడు.

సుశీల దొడ్డిలోని లేత అరటి ఆకును సరిపడేటంతగా తెచ్చింది. ఆకును చక్కగా కడిగింది. శుభ్రమైన గుడ్డతో తుడిచింది. ఆకు వేసే చోట నీళ్ళు చల్లి చేత్తో అలికింది. చేతులు శుభ్రం చేసుకుని ఆకు వేసింది. బ్రహ్మచారికి ఆకుముందు పీట వేసింది. కంచు చెంబు నిండా నీరుపోసి పక్కన ఉంచింది. వటువును భోజనానికి ఆహ్వానించింది.

''అమ్మయ్యా! ఇదుగో వస్తున్నాతల్లీ'' అని రాబోయాడు.

''ఆగు తండ్రీ! నీ పాదాలు చక్కగా కడగనిమ్మం''ది.

వటువు కాళ్ళు గడిగించుకుని పీటమీద కూర్చున్నాడు. వడ్డన పూర్తిగావటంతోనే ఆపోశనం పట్టి, ప్రాణాహుతులు వేసికోకుండానే భోజనం చేయటం మొదలుపెట్టేడు. క్షణంలో మొత్తం భక్షించాడు. ఆకులో మెతుకు లేదు. సిగ్గుతో దిక్కులు చూస్తూ జాలిగా సుశీల వంక చూసాడు. ''అమ్మా! మరికొంచెం వడ్డించు. ఈ ఆకలి పాపిష్టిది. తృప్తిగా తింటేనే గాని చల్లారదు. కొంచెం తిన్నామా తగ్గదు సరికదా మరింతగా పెరిగి బాధిస్తుంది. ఇప్పటి నా పరిస్థితి కూడా అదే'' అని నసిగాడు.

సుశీలకు ఏదో జ్ఞాపకానికి వచ్చింది.

''నిన్న నాకని వండుకున్నాను. రాత్రి ఆయన గ్రామాంతరం నుండి రాలేదు. ఆయన రాలేదని నేనూ తినలేదు. ఆ అన్నం వుంది. అది వడ్డించుదాం''

ఆ ముక్కబియ్యపు అన్నం వడ్డించింది. అదేం చిత్రమో! బ్రహ్మచారి చేయి తగలడంతోనే తెల్లని రాజనాల అన్నంగా మారిపోయింది. పొయ్యిమీద బాగా మరగ కాచిన ఆవుపాలు పోసింది. ఒక్కబిగిని జుర్రేశాడు. సిగ్గును మరింత అభినయిస్తూ-

''ఈ తడవతో ఆకలి ఇంకా పెరిగింది. మరి కొంచెం వడ్డించమ్మా!'' అన్నాడు.

సుశీలకు ఇప్పుడింక ఏం చేయాలో పాలుపోలేదు. తన అశక్తతకు తానే సిగ్గుపడింది. అసమర్థతకు కన్నీరు పెట్టుకుంది. చేతులు జోడించి-

''ఓ బ్రహ్మచారీ! మహానుభావా! నా మొర ఆలకించు. ఇక ఏలాటి అన్నమూ లేదు. మావారు తన కని దాచుకొన్న పిండివంటలు నేతితో నూనెతో చేసినవి కొత్తకుండల్లో వాసిని కట్టి దాచి వుంచారు. అవి వడ్డించమంటే వడ్డిస్తాను. లేదంటే ఉత్తరాపోశనం పట్టండి మళ్ళీ వండి వడ్డించగలను'' అంటూ శిరసు వంచింది. ఆ మాటలు వటువుకి మహదానందం కలిగించాయి.

''అలా చెప్పవేం మరి. బలేదానివి తల్లీ. నేతితో, నూనెతో వేపిన వంటకాలంటే నాకెంతో ఇష్టం. పట్రా తల్లీ. ఇక ఈ అరగొర తిండితో తీరని ఆకలితో నేను వేగలేను'' చిరునవ్వుతో తన సంసిద్ధతను వ్యక్తం చేశాడు.

బ్రహ్మచారి మాటలకు సుశీల పరమానందం పొందింది. నిండైన హృదయంతో వడ్డించడం మొదలుపెట్టింది. భవిష్యత్తులో భర్త కోపతాపాలకు బలికావలసి వస్తుందని కూడా భయపడలేదు. వడ్డించేవి వడ్డిస్తూ వుంటే ఇట్టే తినేస్తున్నాడు పొట్టి వడుగు.

'' ఆహా ఏం మృదువుగా వున్నాయి. ఎంత మధురంగా వున్నాయి. నోట్లో వేసుకుంటే వెన్నలా కరిగిపోతున్నాయి. ఓహోహో! ఇంకా పట్రా తల్లీ'' అంటూ ఇట్టే అన్నీ ఆరగించేశాడు. మళ్ళాపొట్టను ఎడమచేత్తో ఒక్కసారి నిమురుకొని-

''అమ్మా! నిన్నడగాలంటే సిగ్గేస్తోంది. ఇంకా ఆకలి దిగబడలేదు. మరేమైనా చూడు తల్లీ'' అని నవ్వుతూ అడిగాడు.

సుశీల ఆశ్చర్యానికి అంతులేదు. 'ఏమీటీ మాయ? కొంచెమైనా లేదు ఈ వటువు గోరుముద్దలతో పొట్టనింపుకొన చాలిన వాడు ఈ మితిమీరిన తిండేవిటి? మాయపు బిడ్డలాగున్నాడు. ఔను. ఇతను సామాన్యుడు మాత్రం కాదు. బ్రహ్మగాని, విష్ణువుగాని, మహేశ్వరుడుగాని కావచ్చు. వారిలో ఎవరో నా సంసార దుఃఖ నివారణ కోసం ఈ రూపంలో వచ్చి వుండవచ్చు. ఈతని ఈ తిండి విషయంలో నోటికి చేతికి విరామమే లేదు. తినుబండారాలు మొత్తం ఊడ్చి పారేశాడు. మరి అడిగితే నా గతేంటి? ఏం చేస్తాను. స్వాహాదేవి ప్రియుడు అగ్నిహోత్రుని ప్రార్థించక తప్పదు. ఆరోగ్యం కావాలంటే సూర్యుని ప్రార్థించాలి. సంపదలు కోరికలు తీరాలంటే అగ్నిహోత్రుని ప్రార్థించాలి. ఇక ఆయనను ఆశ్రయించక తప్పదు. త్రికరణ శుద్ధిగా అగ్నిదేవుని 'శ్రియమిచ్ఛేత్ హుతాశనాత్' అని ప్రార్థించింది.

ఆస్వాద్దిప్రార్థనను అగ్నిహోత్రుడు వినిపించుకొన్నాడు. 'తథాస్తు' అన్నాడంతే! సుశీల ఇంకా ధ్యానంలోనే వుంది.

వడియాలు, వరుగులు, అప్పడాలు, అరిశలు, ఘాటు ఘాటుగా తిరగమోతలు తగిలించిన శాకాలు, ముక్కుపుటాలను అదరగొట్టే పులుసులు, చిత్రాన్నాలు, పాయసాలు, పానకాలు, పచ్చళ్ళు, ఊరబిండ్లు, ఊరగాయలు, ఒకటేమిటి చిత్ర విచిత్ర తీపి పదార్థాలు వాటి ఘుమఘుమలతో వంట ఇల్లు నిండిపోయింది. అవి ఆకాశానికి ఎగురుతూంటే, దేవతాస్త్రీలు కురిపించే సుమాల పరిమళాలు క్రిందికి దిగుతున్నాయి. అవి రెండు ఆకాశంలోనే పరస్పరాలింగన సౌఖ్యం అనుభవిస్తున్నాయి.

కన్నుల ముందున్న బ్రహ్మచారి కనుమరుగైనాడు.

సుదతి సుశీలముందు జగన్మోహన రూపం కానవచ్చింది.

నీలమేఘశ్యాముడు. మారసుకుమారుడు. కరుణాల వాలుడు.

ధృతజగజ్జాలుడు. వరదాన శీలుడు. ఆపత్సు యోధ వాతూలుడు.

యదుకుల సరో మరాళుడు. శ్రీ పాండురంగ విఠ్ఠలుడు.

సుశీలకిది కలో నిజమో తెలియలేదు. అనాలోచితంగా స్వామి పాదాల మీద ప్రణమిల్లింది. తనకు తోచిన ప్రార్థనను చేసింది. స్వామి ప్రసాద మధురమైన చూపుతో, ఉరుములాంటి గంభీర కంఠస్వరంతో మందస్మిత వదనంతో-

''సుశీలా! నీవు ధన్యురాలవు. నీ భర్త గుణగణాలను గూర్చి చింతించకు. అతడు యోగ్యుడౌతాడు. ఇంతవరకు అతని ప్రవర్తనమలా కావడానికి కారణం నేనే! నీ పవిత్ర చరిత్ర లోకానికి తెలియాలని అలా చేశాను. నీ చద్ది అన్నం తిన్న నేను శబరి ఫలప్రదానం కంటె, విదురుని విందు కంటె తృప్తి పొందాను. నీవూ-నీభర్తా యిద్దరూ కారణజన్ములు.

క్రిందటి జన్మలో నీవు నా ఆలమందలోని ఒక గోవువు. నా మురళీ గానంతో పులకరించావు. పొదుగు నుండి పాలను కురిపించావు. ఆ సమయంలో లేచిన పాల నురుగు బుడగ ఒకటి నా నెమలి పింఛం మీద పడ్డది. ఆ కారణంగానే నీకీ పవిత్ర చరిత్ర కలిగిన జన్మం లభించింది. ఆజన్మదానగుణం ఈ జన్మలో అబ్బి నాకే తృప్తిగా పసందైన విందుతో తృప్తిపరిచావు.

ఇక నీభర్త క్రిందటి జన్మలో అకృత సత్క్రియుడనే బ్రాహ్మణుడు. వాడివంటి పాపి ఈ జగతిలోనే లేడు. వాడొక ఘోటక బ్రహ్మచారి. ధనికుడు. వివాహితుడు కాడు. విధి వక్రించిన విలాసినులతో విలాసంగా తిరుగుతూ ఉండే వాడు. నాస్తికుల గుంపుతో తిరుగుతూ ఉండేవాడు. వేదాలను నిందించేవాడు. తన ధనం దుర్వ్యయం చేసి పరమ దౌర్భాగ్యుడైనాడు. దేవతా ద్రవ్యాన్ని బ్రాహ్మణ ద్రవ్యాన్ని అపహరించేవాడు. రోగపీడితుడై దిక్కుమొక్కు లేక పండరిలో పడివుండేవాడు. ముసలి తనం వచ్చి ఒకనాడు దేవాలయానికి వచ్చాడు. నాకు జరిగిన ధూపోత్సవాన్ని, దీపోత్సవాన్ని చూశాడు. నా ప్రసాదాన్ని కంటినిండా చూచి దానిమీద ఆశపెట్టుకున్నాడు. కాని లభించకుండగానే అసువులు విడిచాడు. ధూపోత్సవం, దీపోత్సవం దర్శించిన దానికి తోడుగా ప్రసాదం మీద ఆశ కొన్నందున ఈ జన్మలో నీకు భర్తగా జన్మించాడు. తరించాడు.

తల్లీ! నీ భర్త సన్మార్గ వరిష్ఠుడౌతాడు. మహాదాతగా పేరు పొందుతాడు. పరులకు సహాయ సహకారాలందిస్తాడు. చుట్టపక్కాలకు తలలో నాలుకవుతాడు. మీరు సత్సంతానం పొందుతారు. ఇలలో సర్వ సౌఖ్యాలూ అనుభవించి చివరకు నన్ను చేరుకుంటారు'' అని తెల్పి పాండురంగడు అంతర్హితుడైనాడు.

★

**సుశీల దొడ్డిలోని లేత అరటి ఆకును సరిపడేటంతగా తెచ్చింది. ఆకును చక్కగా కడిగింది. శుభ్రమైన గుడ్డతో తుడిచింది. ఆకు వేసే చోట నీళ్ళు చల్లి చేత్తో అలికింది. చేతులు శుభ్రం చేసుకుని ఆకు వేసింది. బ్రహ్మచారికి ఆకు ముందు పీట వేసింది. కంచు చెంబు నిండా నీరుపోసి పక్కన ఉంచింది. వటువును భోజనానికి ఆహ్వానించింది.**